## స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సమన్వయంతో పూర్తిచేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

బత్తలపల్లి, మే 4 ప్రభాతవార్త : స్థిరమైన అభివృద్ధి అక్ష్యాలను ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఖచ్చితమైన నివేధికలు ఇవ్వాలని ఎంపిడిఓ శ్రీదేవి, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాదికారిణి తేజశ్రీలు ఆయా శాఖల వారికి సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయాశాఖల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి అక్ష్యాలు సమన్వయంతో పూర్తి చేయాలని, అసంక్రమిత, సంక్రమిత వ్యాధుల సర్వే, ఫీవర్ సర్వే క్రమం తప్పక పూర్తి చేయాలన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు అందించే అన్ని రకాల ఆరోగ్య సేవల్ని ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో విధిగా అప్‌డేట్ చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి ఆదార్ అప్‌డేషన్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని అవాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వ ప్రాంతాలలో లార్వా పాయింట్లు గుర్తించి వాటిని నిర్మూలించాలన్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాదుల్ని అరికట్టవచ్చునన్నారు. అర్హులైన వారికి సకాలంటో వ్యాది నిరోదక టీకాలు అందించి, ప్రాణాంతక వ్యాదుల నుండి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు అన్న దానం


రోగులకు అన్నం వడ్డిస్తున్న బోనాల కుటుంబ సభ్యులు

ధర్మవరం టౌన్, మే 4 ప్రభాతవార్త : ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులతో పాటు వారి సహాయకులకు అన్న దానం చేశారు. రేల్వే విశ్రాంత ఉద్యోగి బోనాల చిన్న పుల్లయ్య తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు బోనాల వెంకటనారాయణ, బొనాల పుల్లమ్మల జ్ఞాపకార్థం పేదల ఆకలి తీర్చడానికి ఆసుపత్రిలో ఈ కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్థానిక ప్రముఖ సేవా సంస్థ యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో రోగులు, వారి సహాయకులు భోజన సౌకర్యం పొందారు. ఈ సందర్భంగా ధాత చిన్న పుల్లయ్య మాట్లాడుతూ తన గురుదేవులు శివానంద భారతి మహాస్వామి ఆశీస్సులతో యువర్స్ ఫౌండేషన్ స్ఫూర్తితో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా మొదటి గురువారం ఆసుపత్రిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గురువారం యువర్స్ ఫౌండేషన్ వారు ఆసుపత్రిలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తనకు మొదటి గురువారం నాడు అన్నప్రసాదం అందించేందుకు అవకాశం కల్పించినందులకు ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ధాతలు సూర్యనారాయణ, డాక్టర్ సురేఖ, రాధాదేవి, ఫౌండేషన్ ప్రతినిధులు వైకె.శ్రీనివాసులు, డాక్టర్ సుబ్బారావు, సుకుమార్, పోలా ప్రభాకర్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## యంత్ర సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అగళి, మే 4 ప్రభాత వార్త : మధూడి ఆర్‌బికె కేంద్రంలో ప్రత్యేక సమావేశం జరిగింది. జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రమణారెడ్డి, వక్కలిగ కార్పోరేషన్ ఛైర్మన్ నళిని, హనుమంతరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ చంద్రప్ప, ఏఓ శేఖర్‌నాయక్, సర్పంచు శివకుమార్ తదితరుల ఆధ్వర్యంలో 11 ఆర్‌బికె కేంద్రాలకు సంబంధించిన అడ్వైజరీ బోర్డు మెంబర్లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రిప్ పరికరాలను గురించి వైఎస్ఆర్ యంత్ర సేవా కేంద్రం గురించి వివరించారు. మండలంలో 11 ఆర్‌బికె కేంద్రాలు ఉంటే రెండు ఆర్‌బికె కేంద్రాలు మినహా అన్ని చోట్ల యంత్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ట్రాక్టర్లు, భూమి దుక్కి చేయడానికి అవసరమైన పనిముట్లను తదితరాలను అందజేశామని తక్కువ ధరకు వారు రైతులకు భూమి దుక్కి చేసిస్తారన్నారు. మిగతా ఆర్‌బికె వారు కూడా వీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రారంభించిన గుండుమల


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అగళి, మే 4 ప్రభాతవార్త : రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర టీడీపీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి అగళి ఉన్నత పాఠశాలలో వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. బెంగుళూరు శంకర్ ఆసుపత్రి వారు ఈ శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన అగళిలో ఇలాంటి శిభిరానలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఎక్కడో కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లి పేదలు చికిత్సలు చేయించుకోలేరని ఆర్థిక స్తోమత ఉండదని పేదల కోసం బెంగుళూరు శంకర్ ఆసుపత్రి వారు ఇలాంటి సేవలు అందించడం స్లాగనీయం అన్నారు. మండలంలో గతంలో నాలుగైదు సార్లు శంకర్ ఆసుపత్రి వారు కంటి వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి సేవలు అందించారని అదే ఒరవడిని కొనసాగించడం హర్షదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ పార్థసారధి రెడ్డి నాయకులు బసవరాజు, కుమారస్వామి శివకుమార్, సర్పంచు నరసింహామూర్తి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గురుమూర్తి, మల్లికార్జున, భూతన్న, రఘు, మల్లిక, రంగనాథ్, నరసింహామూర్తి, నందీష్, రమేష్, మల్లేష్, భూతరాజులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ


తనిఖీ చేస్తున్న దృశ్యం

అగళి, మే 4 ప్రభాతవార్త : పెనుకొండ డిఎస్పీ హుస్సేన్‌పీరా, సిఐ సురేష్‌బాబు అగళి మండలంలోని పిబ్యాడిగెరి చెక్‌పోస్టును తనిఖీ చేశారు. కర్ణాటక ఎన్నికల దృష్ట్యా ప్రత్యేకంగా పిబ్యాడిగెర వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. వాహనాలను నిశితంగా 24 గంటలూ తనిఖీ చేయడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. వీరి వెంట ఎస్ఐ లావణ్య, ఎఎస్ఐ బషీర్, జమేదార్ సూర్యప్రకాష్, పోలీసులు ఉన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిభిరం

రామగిరి, మే 4 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని రామగిరిలో నంద్యాల శాంతిరామ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 6న శనివారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్టు సర్పంచు నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు రామగిరిలోని ఉన్నత పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లుచేయడం జరుగుతుందన్నారు. ఈ శిభిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులను తప్పక తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని కంటి చూపు మందగించిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తాం

### - మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి


ప్రజలకు అభివాదం చేస్తున్న హెచ్‌డి కుమారస్వామి

పావగడ, మే 4 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రంలో ఈ నెల 10న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో జెడిఎస్ పార్టీ అత్యధిక స్తానాలను సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తామని మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి పేర్కొన్నారు. గురువారం పావగడ నియోజకవర్గం జెడిఎస్ పార్టీ అభ్యర్థి కెఎం తిమ్మరాయప్ప తరపున ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రసంగించారు. పంచరత్న రథయాత్ర ద్వారా ఇంతకు మునుపే పావగడ నియోజకవర్గంలో పర్యటించి పంచరత్నాల విశేసాలు గురించి ప్రజలకు వివరించామన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఒక కొడుకుగా ఆదరిస్తున్నారని నా ఉసురు ఉన్నంత వరకు అభివృద్ధికి సహకరిస్తానన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 5 సిలిండర్లను ఉచితంగా ఇస్తామని, ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తామని, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో ఇంటిని నిర్మాణం చేస్తామన్నారు. వృద్దాప్యవేతనం 5వేల రూపాయల వరకు ఇస్తామన్నారు. భూమిలేని రైతులకు 2500 ఇస్తామని వీటితోపాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదరిక నిర్మూలన కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, ఆర్‌సి అంజినప్ప, బలరామిరెడ్డి, గోవిందబాబు, రాజశేఖర్, శివప్పనాయక్, చెన్న పుల్లయ్య, వైఆర్ చౌదరి, మను మహేష్, నల్లానిసురేంద్ర, శాంతి మెడికల్ దేవరాజు, కావలిగెర రామాంజినప్ప, వల్లూరు గోవిందు, గంగాధర్‌నాయుడు, శకుంతలా బాయి, అంబికా రమేష్, వీణ అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 15 వేల నుంచి 20 వేల మంది దాకా ప్రజలు హాజరయ్యారు.

## కుల రాజకీయాలు చేయడం తగునా..?

### - అక్రమ కేసులు బనాయించడం సబబు కాదు
### - బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అంజినప్ప


మాట్లాడుతున్న అంజినప్ప

పెనుకొండ, మే 4 ప్రభాతవార్త : కుల రాజకీయాలు చేయడం నీకు తగునా శంకర్‌నారాయణ అంటూ బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంజినప్ప ప్రశ్నించారు. సోమన్నపల్లి మండలం ఈదులబళ్లాపురం పంచాయితీ రేణుక నగర్ ఎమ్మెల్యే శంకర్ నారాయణ అడ్డగించిన సంఘ టన విధితమే. ఈ ఘటనపై ఈదులబళ్లాపురం కురువ సంఘం నాయకులు అంజినప్ప పెనుకొం డలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. నా సొంత పనులపై హిందూపురం వెళ్లేందుకు రోడ్డుపై వేచి ఉన్న నాపై అక్రమ కేసులు బనాయించడం సబబు కాదన్నారు. ఎమ్మెల్యే సొంత సామాజిక వర్గానికి చెందిన నాపైనే కేసులుబనాయించి రాజకీయాలుచేయడం పద్దతి కాదన్నారు. బిసిలను అడ్డుపెట్టుకుని గెలిచిన నీవు అదే బిసిలను అణగదొక్కేందుకు ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నావని ఆయన ఆరోపించారు. అసలు మీ పార్టీకి నాకు ఎలాంటి సంబంధం లేదని నేను బిజెపిలో ఉన్నానని ఆయన అన్నారు. కులాన్ని అడ్డుకుని రాజకీయాలు చేస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా నిజాలు గ్రహించి కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటాం- సిపిఎం నేతలు


ఏఓకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు


పెనుకొండ, మే 4 ప్రభాతవార్త : పట్టణంలో ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 668లో గుడిసెలు వేసుకుంటామని సిపిఎం పార్టీ నాయకులు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓ నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో ఆటో, కారు, టెంపు డ్రైవర్లు చాలా మంది ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కియా పరిశ్రమ రాకతో ఇంటి అద్దెలు అమాంతం పెరిగాయన్నారు. అద్దెల కారణ ఇంటి కుటుంబ పోషణ భారమైందన్నారు. పలుమార్లు అధికారులకు అర్జీలిచ్చిన పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఇంటి స్థలం ఇంటి పట్టా ఇవ్వకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆటో టెంపో కార్ల భవన నిర్మాణ కార్మికులు నిరుపేద ప్రజలు అందరూ కలిసి ప్రభుత్వ భూములు సిపిఎం జెండాలు పాతి గుడిసెలు వేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు హరి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్, తిప్పన్న, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, మండల సిఐటియు నాయకులు వజ్రంనాగప్ప, షరీఫ్, ఆటో యూనియన్ నాయకులు సనావుల, బాబా, శ్రీకృష్ణదేవరాయ కార్లు స్టాండ్‌యూనియన్ నాయకులు శోభన్, రవి, ఆంజినేయులు, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వి.అగ్రహారం నందు పోలీసుల నాకా బంధి


నాకా బంధి నిర్వహిస్తున్న పోలీసులు

అమరాపురం, మే 4, ప్రభాతవార్త: మండల పరిధిలో వి.అగ్రహారం గ్రమునందు సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వి.ఆగ్రహారం గ్రమునందు మడకశిర సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం నాకా బంధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో అమరాపురం ఎస్సై వెంకటేశ్వర్లు, మడకశిర ఎస్సై సురేష్ బాబు, గుడిబండా ఎస్సై మునిప్రతాప్, అగలి ఎస్సై లావణ్య తమ సిబ్బందితో కలసి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద నాకా బంధిలో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం కర్ణాటకలో ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో బార్డర్ ఎరియాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ చర్యలు తీసుకుంటున్నట్లు అయన తెలిపారు.

## బార్డర్ ఏరియాలో చెక్‌పోస్టులు ఏర్పాటు


చెక్‌పోస్టుల దృశ్యం

అమరాపురం, మే 4, ప్రభాతవార్త: మండల సరిహద్దున వున్న కర్ణాటక బార్డర్ ఏరియాలో ప్రత్యేక ంగా చెక్‌పో స్టులను ఏర్పాటు చేశారు. కర్ణాటకలో ఏన్నికలు జరుగ తునందున ఆలదపల్లి, మద్దన కుంట, టమదేపల్లి, వలస తదితర గ్రామాల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం చెక్‌పోస్టులను మడకశిర సిఐసురేష్ బాబు, అమరాపురం ఎస్సైవెంకటేశ్వర్లు పరిశీలించారు. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా కర్ణాటక సరాహద్దులో వున్న గ్రామాల వద్ద ప్రతేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ సురేష్ బాబు తెలిపారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసు కోకుండ గట్టిచర్యలలోభాగంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు అయన పేర్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఘనంగా సన్మానించిన చంద్రశేఖర్

మడకశిర మే 05 ప్రభాతవార్త; కర్నాటక రాష్ట్రంలో త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో దొడ్డబళ్ళాపురం భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ధీరజ్ మునిరాజ్ కు మద్దతుగా ప్రచారానికి వచ్చిన కేంద్ర పర్యాటక శాఖామంత్రి జి.కిషన్‌రెడ్డిని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానించిన చంద్రశేఖర్



## సమిష్టిగా శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

### - సమన్వయ సమావేశంలో ఆర్డీఓ జె.రవీంద్ర, డీఎస్పీ యు.నరసింగప్ప
### - ఆర్అండ్‌బీ, విద్యుత్ అధికారులు హాజరుకాకపోవడంపై అసహనం


సమావేశంలో మాట్లాడుతున్న గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర. చిత్రంలో డీఎస్పీ నరసింగప్ప తదితరులు

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త : పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలను సమిష్టిగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విజయవంతం చేద్దామని గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర పిలుపునిచ్చారు. ఈనెల 2వ తేదీన నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయిన నేపద్యంలో 10వ తేదీన జరిగే రథోత్సవాది కార్యక్రమాలపై గురువారం ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరుగగా ఆర్డీఓతోపాటు గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత మాట్లాడిన ఈఓ విజయ్‌కుమార్ క్షేత్రంలో విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ యు.నరసింగప్పతో కలిసి ఆర్డీఓ జె.రవీంద్ర మాట్లాడుతూ విద్యుత్, ఆర్అండ్‌బీ శాఖల నుండి సమావేశానికి అధికారులు హాజరు కాకుండా క్రిందిస్థాయి సిబ్బంది మాత్రమే రావడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆర్అండ్‌బీ ఏఈ పెన్నహోబిళంలో రధాన్ని వెంటనే పరిశీలించి సర్టిఫైచేసి తనకు నివేదిక ఇవ్వాలన్నారు. విద్యుత్ అధికారులు కిందకు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి ఉత్సవాల సమయంలో విద్యుత్ ప్రమాదాల జరుగకుండా చూడటంతోపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. మండల పరిషత్ అధికారులు పారిశుద్ధ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, తాగునీటి సమస్యలన్నింటినీ పరిష్కరించా లని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్య శిబిరాలు కొనసాగిస్తూ 108 అంబులెన్స్‌ను 24 గంటలు అందుబాటులో పెట్టుకోవాల ని, ఆలయ అధికారులు భక్తులకు మరుగుదొడ్లు, వసతి సౌకర్యాలు కల్పించా లన్నారు. అగ్నిమాపకశాఖ దుకాణదారులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ తమ దుకాణాలవద్ద అగ్నిమాపక యంత్రాలు పెట్టుకునేలా చూడాల న్నారు. ఆర్టీసీ అధికారులు ఉత్సవాలకు వచ్చే భక్తుల రద్దీకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని సూచించగా 25 బస్సులు నడుపుతామని సంబంధితశాఖ అధికారి ఒకరు వివరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఎంపీడీఓ పి.చంద్రమౌళీ, సీఐ వి.హరినాధ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, పెన్నహోబిళం దేవస్థానం కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాథాచార్యులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా, కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.వి.అనికేత్, సెబ్ సీఐ బి.మారుతీరావు, ఆర్టీసీ ఎస్టీఐ ప్రసాద్, ఈడీటీ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ కెనరా బ్యాంకులో రైతుల ఆందోళన..!


### - రెన్యూవల్ ఫారాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ ఆగ్రహం- దీప్తి జిరాక్స్ సెంటర్‌కు మీకు ఏమి సంబంధమని ప్రశ్నించిన నాయకులు - షూటిరీ విషయంలోనూ లేనిపోని నిబంధనలు పెడుతున్నారని మండిపాటు


మేనేజర్ చంద్రమోహన్‌తో మాట్లాడుతున్న నాయకులు

ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త : బ్యాంకులో రెన్యూవల్ ఫారాలు ఇవ్వకుండా తాము సూచించిన జిరాక్స్ సెంటర్ నుండి ఫారాలు తెచ్చుకోవాలని నిబంధనలు పెట్టడంతోపాటు లోన్లకు షూరిటీ విషయంలో లేనిపోని నిబంధనలు పెట్టి మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ ఇబ్బందులుపాలు చేస్తున్నారంటూ పట్టణంలోని కెనరా బ్యాంకులో గురువారం వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనకు నాయకత్వం వహించిన కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మోలక బాలరామాంజినేయులు బ్యాంకు మేనేజర్ చంద్రమోహన్‌ను నిలదీశారు. బ్యాంకు రుణాలను రెన్యూవల్ చేసుకోవడానికి ఇదివరకు బ్యాంకులోనే ఫారాలు ఇచ్చేవారని ఇప్పుడేమో దీప్తి జిరాక్స్ సెంటర్ వెంకోబరావు వద్దకు వెళ్లి తెచ్చుకోవాలని నిబంధనలు పెట్టడమేంటని మండిపడ్డారు. దీనివల్ల ఒక్కో రైతుకు దాదాపు 100రూపాయల భారం పడుతుండగా వేలాది మంది నుండి ఇలా జిరాక్స్ కాపీల పేరుతో సరికొత్త వసూళ్లకు దిగడం ఏంటని ప్రశ్నించారు. రుణాలకు షూరిటీ విషయంలోనూ భార్యకు భర్త, భర్తకు భార్య ఇతర కుటుంబ సభ్యుల షూరిటీ చెల్లదని నిబంధనలు తీసుకురావడం సమంజసం కాదని వాపోయారు. ఈ లేనిపోని నిబంధనలకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఉంటే చూపించాలని పట్టుబట్టారు. రైతులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని ఇదివరకటి తరహాలోనే బ్యాంకులోనే రెన్యూవల్‌ఫారాలు ఉచితంగా ఇవ్వాల ని, షూరిటీ విషయంలో లేనిపోని నిబంధనలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు మేనేజర్ ఒప్పుకోవడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్దప్ప, శీనప్ప, రైతులు పర్వతరెడ్డి, శీనప్ప, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో ముస్తాబైన పశ్చిమ రాతి ముఖ ద్వారం

### -బ్రహ్మోత్సవాలవేళ కొత్త శోభను సంతరించుకున్న క్షేత్రం


ముస్తాబైన పశ్చిమ రాతి ముఖ ద్వారం

ఉరవకొండ, మే 4 ప్రభాత వార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామి ఆలయానికి వెళ్లే పశ్చిమ రహదారిలో నూతన రాతి ముఖ ద్వారం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన అనంతపురం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ బి.నారపరెడ్డి, బి.ఓబిరెడ్డి సోదరులు దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ కృష్ణదేవరాయలి సామ్రాజ్య వైభవం ఉట్టిపడేలా రాతితో తయారు చేయించిన ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేయించారు. ముఖ ద్వారాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని ఈఓ వివరించారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

### -కమీషనర్ శ్రీనివాసులు


సచివాలయాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి, మే 4 ప్రభాతవార్త : వార్డు సచివాలయాల సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు సూచించారు. గురువారం పట్టణంలోని 8,9,11 సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బయోమెట్రిక్ హాజరు, జాబ్‌చార్ట్, మూమెంట్ రిజిస్టర్, డ్రస్‌కోడ్ పరిశీలించారు. ఎస్‌డిజి సర్వే, హెల్త్ సర్వే వంటి నిరంతర సర్వేలు ఖచ్చితమైన డేటాతో పూర్తి చేయాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పాక్షికంగా బస్టాండ్ పైకప్పు కూల్చివేత


బస్టాండ్‌లో కొంతభాగం కూల్చివేసిన దృశ్యం

గుత్తి, మే 4 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ పైకప్పు శిథిలావస్థకు చేరుకోవడంతో గురువారం అధికారులు కొంత భాగాన్ని పాక్షికంగా తొలగించారు. గుంతకల్లు ఆర్టీసి బస్‌పాయింట్ వద్ద పైకప్పు శిథిలమైంది. ప్రమాదాలు జరుగుతాయన్న ఉద్దేశ్యంతో అధికారులు ముందస్తు అంచనాతో పైకప్పు తొలగించారు.

## గంగపూజకు తరలిన స్వాములు

### - నేడు వీర ఓబులమ్మజాతర- భారీగా తరలివచ్చిన జనం

రామగిరి, మే 4 ప్రభాతవార్త : మండలంలోని గరిమేకలపల్లిలో వీర ఓబమ్మ, నరసింహస్వామి జాతర కార్యక్రమాలు త్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. గురువారం రామగిరి నుంచి సిద్దేశ్వర స్వామి అక్కమ్మగార్లు, నరసింహస్వామిలు ఊరేగింపుగా గరిమేకలపల్లికి చేరుకున్నాయి. అదే విధంగా కురాకులపల్లి నుంచి శాస్త్ర పల్లెమ్మ, వీర బాపయ్యస్వామి, పాలకావళ్ల ముసలిమడుగుకు గంగపూజకు బయల్దేరాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీర ఓబమ్మ, నరసింహస్వామిలకు పూజలు నిర్వహించి అలంకరించారు. ఈ జాతరకు ఆంధ్ర నుంచి కాకుండా కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో రామగిరి సిఐ చిన్న గౌస్, ఎస్ఐ జనార్ధన్‌నాయుడులు ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. 60 మంది పోలీసులతో పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని తిరుమణి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అక్కడి పోలీసులతో బందోబస్తు శాంతి భద్రతలపై సహకరించాలన్నారు.

## రాగి మేకల పల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి


ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నాయకులు

రొద్దం, మే 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాగిమేకల పల్లి గ్రామంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి అదేశాల మెరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగేంద్ర మాట్లాడుతూ..అభివృద్ధి ఏక్కడ రాష్ట్రాన్ని దివాలా తీసిన జగన్ రెడ్డి ప్రభుత్వం హాయంలో అభివృద్ధి శూన్యమని రాష్ట్రాన్ని దివాలా తీశాడని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, ప్రజలకు 10 రూపాయలు బటన్ నొక్కి 100 రూపాయలు గుంజుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాబ్బుషా, వెంకటరెడ్డి, బి.లక్ష్మినారాయణ, కె.బాబు, బి.నాగన్న, అబ్దుల్, వెంకప్ప, నంజిరెడ్డి, నాగేంద్ర, నాగరాజు, హేమంత్, గోపాల్‌రెడ్డి, చిన్న మాధన్న, నరసింహప్ప, కొల్లప్ప, అంజినప్ప, శ్రీనివాసులు మరియు టీడీపీ కార్యకర్తలు, తురకలాపట్నం నాయకులు శ్రీరాములు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి గిరి ప్రదక్షిణ


సత్యసాయి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

పుట్టపర్తిటౌన్, మే 04, ప్రభాతవార్త : ప్రతి పౌర్ణమిని పురస్కరించుకొని నిర్వహించే శ్రీ సత్యసాయి శ్రీగిరి ప్రదక్షిణ గురువారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 06:30 గంటలకు ప్రత్యేక రథంలో భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఏర్పాటుచేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం ప్రధాన ద్వారం నుండి భక్తి గేయాలు, భజనలు ఆలపిస్తూ విద్యాగిరి, గోకులం, గణేష్‌సర్కిల్, సత్యసాయి పెట్రో స్టేషన్, కమ్మవారిపల్లి చింతతోపు, తారకరామ నగర్, పెద్దబజారు మీదుగా సుమారు ఏడు కిలో మీటర్ల మేర ఈ గిరి ప్రదక్షిణ సాగగా, అనంతరం మహామంగళహారతితో ముగిసింది. ఈ గిరిగిరి ప్రదక్షిణలో వందలాది మంది సాయి భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన సంస్థ ఛైర్‌పర్సన్ ఉమ మోహన్ రెడ్డి


రికార్డులను తనిఖీ చేస్తున్న గ్రంథాలయజిల్లా ఛైర్‌పర్సన్ ఉమ

పుట్టపర్తిటౌన్, మే 04, ప్రభాతవార్త : జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉమ మోహన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ పనితీరును పాఠకులను అడిగి తెలుసుకున్నారు. రీడర్స్ ఆన్ డిమాండ్ రిజిష్టర్‌ను ఉంచాలని, పాఠకులకు కావాల్సిన పుస్తకాలు తదితర అంశాలను అందులో కోరడానికి అవకాశం ఏర్పడుతుందని పాఠకులు తెలిపారు. అన్ని న్యూస్ పేపర్లను అందుబాటులోఉంచాలని కోరారు. తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయాలని గ్రంథాలయ అధికారి ఆంజనేయులును ఆమె ఆదేశించారు.

## ఈ నెల 8 నుండి జూన్ 16 వరకు సమ్మర్ క్యాంప్‌లు

### - గ్రంథాలయ ఛైర్‌పర్సన్ ఉమ


రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయఛైర్ పర్సన్ ఉమ

కొత్తచెరువు, మే 04, ప్రభాతవార్త : ఈ నెల 8వ తేది నుండి 16వ తేది వరకు నిర్వహించి సమ్మర్ క్యాంప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ ఛైర్‌పర్సన్ ఉమ తెలియజేశారు. గురువారం సాయంత్రం 05:30గంటలకు కొత్తచెరువు శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగాతనిఖీ చేసిన ఆమె రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రతి గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇస్తున్న ఈ సుదీర్ఘ వేసవి విరామాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయఛైర్ పర్సన్ వెంట మాజీ గ్రంథాలయ ఛైర్మన్ ఎల్.ఎం.మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు పాదయాత్ర శంకర్, పి.ఎ. గోవిందు, గ్రంథాలయ పాఠకులు బసవయ్య, రామచారి, శంకర్, సిబ్బంది, వెంకటరమణప్ప, మునీర్ తదితరులు పాల్గొన్నారు.


వైకాపా నాయకులు శంకర్‌నుపరామర్శిస్తున్న దృశ్యం

**వైకాపా నాయకుడికి వరామర్శ** : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు వాల్మీకి శంకర్‌ను జిల్లా గ్రంథాలయఛైర్ పర్సన్ ఉమ, మాజీ ఛైర్మన్ ఎల్.ఎం.మోహన్ రెడ్డి దంపతులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన పరామర్శించిన వారిలో వైకాపా నాయకుడు గొల్లసూరి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 04-05-2023 PM 11:17 Page 1



## శుద్ధనీటిని పక్కగ్రామాలకు అమ్మితే చర్యలు

### - ఇఓపిఆర్‌డి విజయమ్మ



శుద్ధ నీటిని తరలిస్తున్న ఆటో

**బొమ్మనహాళ్, మే 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ శుద్ద నీటి కేంద్రం నుంచి పక్క గ్రామాలకు ఆటోసహకారంతో నీటిని తరలించి ధనార్జన పొందుతున్న చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసినట్లు ఇఓపిఆర్‌డి విజయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద ప్రజలకు 5 రూపాయలకే 25 లీటర్ల శుద్ధనీటిని అందించాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన శుద్ధి నీటి కేంద్రం నుంచి పక్క గ్రామలకు నీటిని తరలించి ధనార్జన పొందితే చట్టపరమైన నేరమని అన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నందున ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టి గ్రామానికి శుద్ధనీరు అందించాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. శుద్ధనీటిని ఎట్టి పరిస్థితుల్లో కూడా పక్క గ్రామాలకు తరలించ రాదని వారు అన్నారు.

## బళ్లారి కాంగ్రెస్ అభ్యర్థి భరత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సన్మానిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, మే 4 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని దర్గా హొన్నూరు గ్రామంలో నివాసం ఉండే పిసిసి డెలిగేట్ సభ్యులు కోరి నాగరాజు వారితోపాటు కాంగ్రెస్ అభిమానులు కర్ణాటక బళ్లారిలో జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరుపున గురువారం ప్రచారంనిర్వహించి భరత్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బిజెపి దుష్ట పరిపాలనలో భారతదేశం నుంచి తరిమి కొట్టడానికి కర్ణాటక రాష్ట్రం మొదటి మెట్టు అవుతుందని, మతతత్వ పార్టీ బిజెపి ఓటు వేయవద్దని బళ్లారిలోని తెలుగు ఓటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గుమ్మఘట్ట మండల కన్వీనర్ లోకనాథ్‌రెడ్డి, కూడేరు మండల కన్వీనర్ నారాయణస్వామి, ఉరవకొండ నియోజకవర్గం పిసిసి డెలిగేట్ సభ్యులు వడ్ల ఆంజినేయులు, రాయదుర్గం యూత్ కాంగ్రెస్ అనిల్, కురుబ రాజన్న, పాల్తూరు వన్నప్ప, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు గదిలో వేపులపర్తి మినీ అంగన్‌వాడి కేంద్రం



ఇరుకు గదిలో అంగన్‌వాడి కేంద్రం

**బ్రహ్మసముద్రం మే 04 ప్రభాతవార్త,:** మండలంలోని వేపుల పర్తి గ్రామంలోవున్న మినీ అంగన్‌వాడి కేంద్రం ఇరుకు గదిలో నిర్వహిస్తున్నారు. వేపులపర్తిలో మొత్తం రెండు మైన్‌సెంటర్‌లు ఒక మినీ సెంటర్‌లు వున్నాయి మినీ సెంటర్ అద్దెభవనంలో నిర్వహించడంవలన పిల్లలు ఎక్కువగావున్న సెంటర్ భవనం చిన్నదిగావున్నదున ఇరుకుగదిలో సెంటర్ నిర్వహిస్తున్నారు.ఇరుకు గదిలో సెంటర్ నిర్వహించడం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సొంతభవనం నిర్మాంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## డ్రిప్పు పనితీరుపై రైతులకు శిక్షణ తరగతులు



డ్రిప్పు పనితీరుపై రైతులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న అధికారులు

**శెట్టూరు, మే 4 ప్రభాత వార్త :** మండలం చింతర్ల పల్లి పంచాయితీ సందు గ్రామంలో ఏపిఎంఐపి ఉద్యాన శాఖ వారు డ్రిప్పు యొక్క వాడకం గురించి రైతులకు వాటి ఉపయోగం గురించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి వాటి యొక్క ఉపయోగాల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ యొక్క పథకాన్ని చేపట్టిందని రైతులకు ఎవరికైనా కావలసినవారు స్థానిక ఆర్‌బికె సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏ కంపెనీ కావాలో అది రైతుల ఇష్టమని ఇందులో దళారులకు అవకాశం లేకుండా ఉంటుందని స్థానిక విహెచ్‌ఎ వీరాంజినేయులు భూమి కంపెనీ ప్రతినిధులు తెలియజేయడంజరిగింది. ఈకార్యక్రమంలో రైతులు సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఉన్నం హనుమంతరాయ చౌదరి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, మే 4 ప్రభాతవార్త :** మండలంలోని గరుడాపురం గ్రామానికి చెందిన రామచంద్రప్ప కుమార్తె జ్యోతి వెడ్స్ శివప్రసాద్‌ల వివాహానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్‌జి.శివ శంకర్, నారాయణస్వామి, ఉప సర్పంచు చంద్రప్ప, మాజీ ఉపసర్పంచు రామచంద్రప్ప, లింగప్ప, హనుమప్ప, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో లక్ష్మినరసింహ స్వామి జయంతి



పత్ర్యేక అలంకరణలో లక్ష్మినరసింహ స్వామి

**పుట్టపర్తి, మే 04, ప్రభాతవార :** శ్రీసత్యసాయిజిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలో గల శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలతో దేదీప్యమానంగాఅలంకరించారు. కాయ,కర్పూరం, ఫలహం నైవేద్యంగా సమర్పించారు. కుంకుమార్చన, పుష్పార్చన, గావించి శ్రీ లక్ష్మినరసింహస్వామి నామ జపంతో మంత్రోచ్చారణలతో అర్చకులు నాగరాజ స్వామి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ

**గోరంట్ల,మే 4 ప్రభాతవార్త:** మండల పరిధిలో బెంగళూరు వయా హైదరాబాద్ జాతీయ రహదారి బుడ్డపల్లి వద్ద బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా వచ్చిన సమాచారం మేరకు గురువారం సిఐ సుబ్బరాయుడు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన పరిసరాలను పరిశీలించి,మృతి చెందిన వ్యక్తి జీన్స్,పాచి కలర్ ఫుల్ టీ షర్ట్ దరించినట్లు తెలిపారు.

## వైకాపా హయాంలో రైతాంగాన్ని పరామర్శించే నాథులే కరువయ్యారు

### - ఉమామహేశ్వరనాయుడు



నిరసన తెలియజేస్తున్న టిడిపి నేతలు



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, మే 4 ప్రభాతవార్త :** ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రైతాంగం ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్న కనీసం పరామర్శించే నాథులే కరువయ్యారని గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు విమర్శించారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ నుంచినియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో తేదేపా శ్రేణులు స్తానిక తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం ముందు బైఠాయించి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఏ మాత్రం ఆదుకునే ప్రయత్నం చేయకపోగా కనీసం రైతులు నష్టపోయిన పొలాలను పరిశీలించి పరామర్శించిన పాపన కూడా పోలేదని ఉమామహేశ్వరనాయుడు ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు నష్టపోతే ఎంతో అండగా ఉండే వాళ్లమని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే ఉలిగమ్మ దేవత విగ్రహప్రతిష్ట

### - ఘనంగా గ్రామంలో అమ్మవారి ఊరేగింపు



అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, మే 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉలిగమ్మ ఆలయంలో ఉలిగమ్మదేవి నూతన విగ్రహ ప్రతిష్ట శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు రోజుల నుంచి ఆలయంలో వేద పండితులు, ప్రత్యేక హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు ఉచిత ప్రాసదం ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం మహిళలు 101 కళిశాలతో పవిత్ర గంగను మేళ తాళాలతో గ్రామ పుర వీధుల గుండా తీసుకుని వచ్చి గంగాభిషేకం నిర్వహించినట్లు వారు తెలిపారు. భక్తులు శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు కోరారు.

## ఆదర్శ భారతి సొసైటీ డెవలప్‌మెంట్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం



నూతన కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**కణేకల్,మే 4, ప్రభాతవార్త:** పట్టణంలో 45 లక్షల వ్యయంతో నిర్మించిన అదర్శ భారతి కో-అపరేటివ్ సొసైటీ యేక్క నూతన కాంప్లెక్స్ భవనంను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్రా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి.జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ కాపు భాకతిగార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదర్శ భారతి రైతు సేవా సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి,రాష్ట్రా రైతు విభాగం అధ్యక్షులు గౌని ఉపేందర్‌రెడ్డి,రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మెన్ భోజరాజు నాయక్,వైసీపీ మండల కన్వీనర్ అలూరు చిక్కన్న,టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి,మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి,డాక్టర్ సోమన్న,మారంపల్లి మారెన్న,ఎర్రగుంట వడ్లప్ప,రామిరెడ్డి,జిల్లా అధికారులు,యూనియన్ బ్యాంక్ విజిలెన్స్ హెడ్ జితేంద్ర మిత్ర,డిటిఓ ప్రభాకర్‌రెడ్డి,నాగరాజురెడ్డి,సొసైటీ అధికారులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బంది

**శెట్టూరు, మే 4 ప్రభాతవార్త :** అనంత పురం ఎస్‌పి సార్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, కంబదూర్ ఎక్సైజ్ సిఐ మోదీన్ బాషా, రూరల్ సర్కిల్ అండ్ కళ్యాణదుర్గం టౌన్ ఎస్సైలు ఆరుగురు, 50 మంది స్టాఫ్ కలిసి కర్ణాటక ఎలక్షన్స్ దృష్ట్యా బోర్డర్ గ్రామం అయిన శెట్టూరు మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో ఈన ఎల తెల్లవారు జామున రౌడీ పీటర్స్ ఇల్లు, లిక్కర్ కేసు ముద్దాయల ఇల్లు, ట్రబల్ మంగర్స్ ఇల్లులను మద్యం, మనీ, గిఫ్ట్స్ కొరకు గ్రామం మొత్తం సరౌండ్ చేసి చెక్ చేశారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఉన్నం



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, మే 4 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మండపంలో కళ్యాణదుర్గం టౌన్ వాస్తవ్యులు విద్యానగర్‌కు చెందిన వెలుగు వరలక్ష్మి అండ్ వెలుగు లోకేష్ దంపతుల ద్వితీయ పుత్రిక శ్రీవల్లీ, చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం తెట్ల గుండ్లపల్లి గ్రామ వాస్తవ్యులు చిన్నరెడ్డమ్మ అండ్ ముని వెంకటప్ప గార్ల ఏకైక పుత్రుడు అనిల్ కుమార్ నూతన వధూవరులను మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్‌లు.. హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వారితోపాటు సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, ఆర్.జి.శివశంకర్; మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, పట్టణ అధ్యక్షులు శర్మస్‌వలి, బసవరాజు, సునీల్, వడ్డే కాలనీ రామాంజినేయులు, మహేష్‌లు పాల్గొన్నారు.

## దొడ్డబళ్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీమనోహర్

**హిందూపురం, మే 4 ప్రభాతవార్త :** కర్ణాటకలో జరుగు తున్న అసెంబ్లీ ఎన్నిక ల్లో భాగంగా దొడ్డబళ్లాపూర్ నియోజకవర్గంలో గురువారం హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీమనోహర్, తదితరులు ఆ నియోజకవర్గం అభ్యర్థికి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కర్ణాటకలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే



కిషన్‌రెడ్డితో పురం బిజెపి నాయకులు

**హిందూపురం టౌన్, మే 4 ప్రభాతవార్త :** కర్ణాటకలో జరుగు తున్న అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారం చేపడు తుందని హిందూపురం బిజెపి నాయకులు పిడి పార్థసారధి, ఆదర్శ్‌కుమార్‌లు ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం దొడ్డబళ్లాపూర్ నియోజకవర్గం అభ్యర్థి దీరజ్‌మునిరాజ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

## పదవీబాధ్యతలు స్వీకరించిన జిల్లా మైనింగ్ అధికారి



పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లామైనింగ్ అధికారి రామ్మోహన్ రావు

**పుట్టపర్తిరూరల్, మే 04, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా మైనింగ్ అధికారిగా రామ్మోహన్‌రావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరంకూడా ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారి ఆధ్వర్యంలో ఈ శాఖ కార్యకలాపాలు జరుగుతుండేవి. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీసత్యసాయిజిల్లా నూతన మైనింగ్ అధికారిగా రామ్మోహన్‌రావును నియమిస్తూ ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది.

## గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఆరోగ్యంపట్ల ఆందోళన వద్దు

### - ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా టుంకూరులో ఉన్నారు
### - ప్రకటన విడుదల చేసిన మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్



గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్రమహా స్వామి (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆరోగ్యం పట్ల భక్తులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన ప్రస్తుత ం సంపూర్ణ ఆరోగ్యంగా టుంకూరు శాఖా మఠంలో ఉన్నారని మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్ తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పీఠాధిపతుల ఆరోగ్యం విషయంలో భక్తులు, ప్రజాప్రతినిధులు ఆందోళన చెందుతున్నారని తెలియడంతో ఈ ప్రకటన విడుదల చేస్తున్నామన్నారు. చెన్నబసవరాజేంద్రస్వామికు 95 సంవత్సరాలు వయసు ఉందని ఆయనకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు రావడం సర్వసాధారణమైన విషయమన్నారు. 4 రోజుల క్రితం చిన్నపాటి ఆరోగ్య సమస్య తలెత్తడంతో ఆసుపత్రిలో చేర్చి కోలుకున్న తరువాత టుంకూరు శాఖామఠానికి పిలుచుకొని రావడం జరిగిందన్నారు. టుంకూరు మఠంలో పీఠాధిపతుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేకమై డాక్టర్ ఉన్నారన్నారు. ఆయనతోపాటు పీఠాధిపతుల ఆరోగ్యంపై రాజ్‌కుమార్ హోటల్ యజమాని కుమార్, బాబు, దయానంద, మఠం ఏనుగు మావటి సలీమ్, పీఠాధిపతి బంధువులు శోభ, మాదవి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ సపర్యలు చేస్తున్నారన్నారు. మఠం సహాయ కమీషనర్ చిట్టెమ్మ టుంకూరుకు చేరుకొని పీఠాధిపతుల ఆరోగ్యంపై ఆరా తీసి అక్కడి భక్తులతో మాట్లాడటమే కాకుండా భక్తులకు ఫోన్‌చేసి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకొంటున్నారని వివరించారు. గురువారం సిద్దగంగ మఠం స్వామిజీ సిద్దలింగ తదితరులు ఆసుపత్రికి వచ్చి పీఠాధిపతులను పరామర్శించారని ఏజెంటు పి.రాజన్నగౌడ్ వివరించారు.

## విద్యుత్ తీగలు తగిలి పేయింటర్ దుర్మరణం

### - శివరామిరెడ్డి కాలనీలో ఇంటికి రంగులు వేస్తుండగా ప్రమాదం
### - ఇంటికి ఆనుకొనే వెళ్లిన 11కేవీ ప్రధాన విద్యుత్ తీగలు



విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన పేయింటర్ పెద్దన్న. ఇన్‌సెట్‌లో పెద్దన్న (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, మే 4 ప్రభాతవార్త :** కొత్త ఇంటికి రంగులు వేస్తుండగా ప్రమాద వశాత్తు ప్రధాన విద్యుత్ తీగలు తగిలి కర్నాటక రాష్ట్రం బళ్లారికి చెందిన పేయింటర్ పెద్దన్న (50) దుర్మరణం పాలైన ఘటన గురువారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...శివరామిరెడ్డి కాలనీలో వెంకటేష్ అనే వ్యక్తి నూతనంగా ఇల్లు నిర్మించుకొంటుండగా అతని ఇంటిలో రంగులు వేసే పనికి ఒప్పందం కుదుర్చుకున్న బళ్లారికి చెందిన పెద్దన్న అనే పేయింటర్ గురువారం ఇంటి మిద్దెపైనుండి ఇనుప స్టిక్ సాయంతో రంగులు వేస్తూ ఇంటికి ఆనుకొని వెళ్లిన 11కేవీ ప్రధాన విద్యుత్ తీగలకు రంగులు వేయడానికి వినియోగించిన స్టిక్ తాకడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో స్థానికులు పోలీసులు, విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరాతీసి మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య వరలక్ష్మి, ఇద్దరు కుమారులు అరవింద్, ప్రణయ్‌సాగర్ ఉన్నారు. కాగా మృతదేహంవద్ద కుటుంబ సభ్యులు బోరున విలపించడం అందరినీ కలిచి వేసింది. పొట్టకూటి కోసం వచ్చి ఇంటి యజమాని ఇలా మృత్యువాత పడటాన్ని ఆ కుటుంబం జీర్ణించుకోలేకపోతోంది. ఇక మాకు దిక్కెవరని భార్య పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ నెట్టికంటుని సన్నిధిలో శ్రీ నృసింహ జయంతి వేడుకలు



శ్రీ నెట్టింటుని ఆలయంలో శ్రీ నృసింహస్వామవారి వారి జయంతి వేడుకల పూజా కార్యక్రమం నిర్వహణ దృశ్యం.

**గుంతకల్లు, మే 04 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో శ్రీ నృసింహ జయంతి వేడుకలను వైధికంగా జరిగాయి. గురువారం ఆలయ అధికారుల పర్యవేక్షణలో అర్చక బృందం శ్రీ నృసింహ స్వామివారి జయంతిని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలోని మండపంలో శ్రీ నృసింహ స్వామివారి చిత్రపటం ఏర్పాటుతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో నేత్రానందకరంగా దర్శనమిచ్చిన శ్రీ వాసవాంబ

### - వైధికంగా శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆరాధన... పంచామృతాభిషేకాలు... హోమము... పూర్ణాహుతి...





శ్రీ లక్ష్మీనృసింహ స్వామి హోమము నిర్వహణ దృశ్యం. శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి కలస స్థాపన, శ్రీ సుదర్శన చక్రంకు పంచామృతాభిషేకాల నిర్వహణ దృశ్యం.



శ్రీ లక్ష్మీనృసింహ స్వామి హోమము పూర్ణాహుతి దృశ్యం.

**గుంతకల్లు, మే 04 ప్రభాతవార్త :** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని ఆలయంలో 5వ రోజు ప్రత్యేక పూజల నిర్వహణలో భాగంగా శ్రీవాసవాంబ విశేష పుష్పముల అలంకరణలో భక్తులకు నేత్రానందకరంగా దర్శనమిచ్చారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య సంఘం శ్రేణుల పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం శ్రీ వాసవాంబ మూలవరులను వేదమంత్రోత్సారణల నడుమ విశేషంగా అభిషేకాల నిర్వహణ అనంతరం వివిధ పుష్పములచే అలంకరణ గావించి ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుటుంబాల సభ్యులు శ్రీ వాసవాంబను తమతమ మ్రొక్కుబడుల చెల్లింపులతో నేత్రానందకరంగా దర్శించుకున్నారు. ఈక్రమంలోనే ఆలయంలో యధాప్రకారం శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణముతో పాటు శ్రీ నృసింహ స్వామివారి జయంతి మహోత్సవంను పురస్కరించుకుని ప్రత్యేక పూజాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో శ్రీ నృసింహ స్వామి వారి కలశ స్థాపన, ఆరాధన, సుదర్శన చక్రమునకు పంచామృత అభిషేకం, శ్రీ లక్ష్మీనృసింహ హవనముతో పాటు శ్రీ స్వామివారి హోమము నిర్వహణతో పూర్ణాహుతి కార్యక్రమాలను వైధికంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం శ్రేణులు ఆలయంకు విచ్చేసిన భక్తాదులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి సాయంత్రం హగరి బొమ్మనహళ్లి వాస్తవ్యులైన చిద్రి మాధవీ వారి కుసుమ భజన మండలిచే శ్రీ వాసవాంబ వారి భక్తి గీతా స్తోత్రాలాపన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి రాత్రి శ్రీ వాసవాంబ ఉత్సవమూర్తిని విశేష అలంకరణ గావించి వెండి రథంలో ఉపస్థితింపచేసి ప్రత్యేక పూజల నడుమ అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాకారోత్సవంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కస్తూరిబా గాంధి మహిళ మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం, అవోపా సంఘాలతో పాటు ఆయా అనుబంధ సంస్థల సభ్యులు, పలువురు పురప్రముఖ భక్తాదులు విరివిగా పాల్గొన్నారు.

## వృద్ధుడు ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన వృద్ధుడు మేకల నారాయణ.

**గుంతకల్లు, మే 04 ప్రభాతవార్త :** మండలపరిధిలోని నాగసముద్రం గ్రామానికి చెందిన మేకల నారాయణ (77) గురువారం టిమిట్ గుళికలను సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు... మృతుడు గత మూడేళ్ల క్రితం కంటి సమస్యల కారణంగా వైద్య శస్త్రచికిత్సల నిర్వహణ జరిగిందన్నారు. కాలక్రమేణా కంటి సమస్యతో భరించలేని భాధ తీవ్రంగా కావడంతో కుటుంబ సభ్యులు లేమితో టిమిట్ గుళికలను సేవించి వాంతులు చేసుకోవడంతో గుర్తించిన కుటుంబ సభ్యులు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యసేవలకు తరలించారు. ఆసుపత్రిలో వైద్యసేవలను పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి రెండవ సంతానమైన కుమార్తె వాంగ్మూలం మేరకు కేసు నమోదుతో ఆసుపత్రిలో శవపరీక్షల అనంతరం ఆ మేర మృతదేహాన్ని బందువులకు పోలీసులు అప్పగించారు.

## కమనీయం శివపార్వతుల కల్యాణ మహోత్సవం



శివపార్వతుల కల్యాణ హహోత్సవం దృశ్యం

**కొత్తచెరువు, మే 04, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీసంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి 08:00 గంటల సమయంలో సగమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం నందు ఆలయధర్మకర్తలు కందికేర వంశస్తుల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. కమనీయంగా మంగళ వాయిద్యాల నడుమ మేళతాళాలతో అర్చకులు కల్యాణోత్సవం నిర్వహించడంజరిగింది. తొలుత సంగమేశ్వర స్వామి ఆలయంలో గణపతిపూజ నిర్వహించి, శివపార్వతుల విగ్రహాలకు రంగురంగుల పూలతో అలంకరించి ఈ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బగా పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నేడే సంగమేశ్వర స్వామి రథోత్సవం :** శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా శుక్రవారంఉదయం 10:30 గంటలకు ఆలయ ధర్మకర్తలు, పురోహితులు, అర్చకుల సహాయంతో కొబ్బరి రెమ్మలు, అరిటిరెమ్మలు, మామిడి తోరణాలు, రకరకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణతో ముస్తాబైన రథమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు జిల్లా నలుమూలల నుండే కాక, కర్ణాటక ప్రాంతం ఉండి సైతం విచ్చేసి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారని వారు తెలియజేశారు.

